Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 19] AMARAVATI, FRIDAY, NOVEMBER 10, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 10th November, 2017.

**L. A. BILL No. 19 of 2017**

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY ACT, 2014.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows :-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Act, 2017. Short title and Commencement.

(2) (a) section 2 shall be deemed to have come into force with effect from the 27th July, 2016.

(b) the remaining sections shall be deemed to have come in to force with effect from the 1st July, 2016.

**2.** In the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014, (hereinafter referred to as the Principal Act), in section-21, for sub-section (1), the following shall be substituted, namely,- Amendment of section 21, Andhra Pradesh Act 11 of 2014

"(1). The Government shall appoint a Commissioner as the Chief Executive of the Authority who possesses qualifications and eligibility to be posted as District Collector in the State."

Amendment of section 25.

3. In section 25 of the Principal Act,

(i) after sub-section (1), the following sub-section shall be inserted namely,-

"(1A). A separate Capital City Infrastructure Development Fund shall be created within the Development Fund to enable implementation under section 53(f) of this Act;

(ii) after sub-section (3), the following sub-sections shall be inserted, namely,-

"(3A). All the funds mentioned under sub-section (3) pertaining to implement under section 53(f) of this Act, shall be accounted for under Capital City Infrastructure Development fund and shall be managed and operated by the Authority;

(3B). All properties, funds and dues which are vested in or realizable by the Authority pertaining to Capital Region (for the purposes of the Act) shall vest in or be realizable by the State Government and by the Authority on behalf of State Government;

(3C). All liabilities which were enforceable against Capital Region Development Authority in the Capital Region shall be enforceable against the State Government and against the Authority representing the State Government."

Amendment of section 57.

4. In section 57 of the Principal Act, for sub-section (2), the following shall be substituted, namely,-

"(2). The notified area under the final land pooling scheme shall vest absolutely with the State Government and authority acting on behalf of Government, free from all encumbrances, for reconstituting and implementing the land pooling scheme. The lands shall be managed by the Authority for the purposes of this Act."

Amendment of section 84.

5. In section 84 of the Principal Act, for sub-section (1), the following shall be substituted, namely,-

"(1). All lands required by the Authority shall unless it is otherwise determined in Town Planning Scheme / any Special Development Scheme, vest absolutely in the State Government and Authority acting on behalf of the Government free from all encumbrances."

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 21(1) of the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014, the Government shall appoint a Commissioner as the Chief Executive of the Authority who has had the experience of working as District Collector in the State. Government have transferred and posted Joint Collector & Additional District Magistrate, Guntur District as Commissioner, Capital Region Development Authority and Capital Area (CRDA), vide G.O.Rt. No. 1591, G.A. (SC-A) Dept., Dated : 27-07-2016. It is therefore necessary to amend section 21(1) of the said Act to enable the Government to appoint a person possessing qualifications and eligibility to be posted as District Collector, as Commissioner, Capital Region Development Authority with retrospective effect from the 27-07-2016, to avoid any legal complication.

Further, according to section 25 of the said Act, a Development fund was created to enable the Authority to carry out its objects within the capital region and to defray expenditure, for the purpose of administering the Act. Government directed the Andhra Pradesh Capital Region Development Authority to undertake development schemes as per the said Act, through voluntary Land Pooling Scheme in the Capital City Area and the share vested in the Andhra Pradesh Capital Region Development Authority in the Land Pooling Scheme shall be utilized for development of infrastructure. It would be difficult to monitor and utilization of monetized fund towards infrastructure development obligation under Land Pooling Scheme if it is merged with development fund. Therefore, there is need to have a sub-fund under the development fu nd for smooth administration by the authority, by suitably amending said provision. If the share of the property of the Land Pooling Scheme vested in the Government instead of authority, there would be no tax liability. It is decided to amend section 57 and 84 of said Act suitably, with retrospective effect from the 01-07-2016.

Accordingly, the Government have decided to amend the said provisions of section 21(1) with retrospective effect from 27-07-2016 and remaining provisions with effect from 01-07-2016.

The Bill seeks to give effect to the above decisions.

**P. NARAYANA**

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY
AND URBAN PLANNING.

**MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017, after it is passed by the State Legislature, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitutions of India.

**P. NARAYANA**

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING.

**M. VIJAYA RAJU,**

Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 10వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 19వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

**1.** (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము

(2) (ఎ) 2వ పరిచ్ఛేదము 2016 జులై 27వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

(బి) మిగిలిన పరిచ్ఛేదములు 2016 జులై 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

**2.** (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పిలువబడు) ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 యొక్క 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :- 21వ పరిచ్ఛేదమునకు సవరణ 2014లోని 11వ ఆంధ్రప్రదేశ్ చట్టము

"(1) రాష్ట్రంలో జిల్లా కలెక్టరుగా నియమించబడుటకు తగిన అర్హతలు మరియు యోగ్యత కలిగి ఉన్న కమీషనరును, ప్రాధికార సంస్థ యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ప్రభుత్వము నియమించవలెను.".

**3.** ప్రధాన చట్టము యొక్క 25వ పరిచ్ఛేదములోని, 25వ పరిచ్ఛేదమునకు సవరణ

(i) ఉపపరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది ఉపపరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"(1ఎ). ఈ చట్టము యొక్క 53 (ఎఫ్) పరిచ్ఛేదము క్రింద అమలు నిమిత్తము, అభివృద్ధి నిధి లోపల ప్రత్యేకముగా రాజధాని నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిని ఏర్పాటు గావించవలెను;

(ii) ఉపపరిచ్ఛేదము (3) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా :-

"(3ఎ). ఈ చట్టము యొక్క 53(ఎఫ్) పరిచ్ఛేదము క్రింద అమలుకు సంబంధించి, ఉపపరిచ్ఛేదము (3) క్రింద పేర్కొనబడిన అన్ని నిధులు, రాజధాని నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి క్రింద లెక్క వ్రాయబడలెను మరియు ప్రాధికార సంస్థ యాజమాన్యము వహించి నిర్వహించవలెను;

"(3బి). (ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము) రాజధాని ప్రాంతమునకు సంబంధించి ప్రాధికార సంస్థలో నిహితమైన లేదా దానిచే పొందదగిన అన్ని ఆస్తులు, నిధులు మరియు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వములో నిహితము కావలెను లేదా దానిచే పొందదగి ఉండవలెను మరియు రాష్ట్ర ప్రభుత్వము తరపున ప్రాధికార సంస్థచే పొందదగి ఉండవలెను;

(3సి). రాజధాని ప్రాంతములో, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థపై అమలు పరచబడదగి యుండు అన్ని బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వముపై మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రాతినిధ్యము వహించుట ద్వారా ప్రాధికార సంస్థపై అమలుపరచబడిదగి ఉండవలెను."

57వ పరిచ్ఛేదమునకు సవరణ

4. ప్రధాన చట్టము యొక్క 57వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా;-

"(2). తుది భూమి సమీకరణ పథకము క్రింది అధిసూచిత ప్రాంతము, భూమి సమీకరణ పథకమును తిరిగి ఏర్పాటు చేయుటకు మరియు అమలుపరచు నిమిత్తము ఎట్టి రుణాధిభారములు లేకుండా రాష్ట్ర ప్రభుత్వములో సంపూర్ణముగా నిహితము కావలెను మరియు రాష్ట్ర ప్రభుత్వము తరపున పని చేస్తున్న ప్రాధికార సంస్థ యందు నిహితము కావలెను. ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము భూములకు ప్రాధికార సంస్థ యాజమాన్యము వహించవలెను.".

84వ పరిచ్ఛేదమునకు సవరణ

5. ప్రధాన చట్టము యొక్క 84వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :-

"(1) ప్రాధికార సంస్థచే కోరబడిన అన్ని భూములు పట్టణ ప్రణాళిక పథకము / ఏదేని ప్రత్యేక అభివృద్ధి పథకములో ఇతర విధముగా నిర్ధారించబడివనే తప్ప, ఎట్టి రుణాధిభారములు లేకుండా రాష్ట్ర ప్రభుత్వములోను మరియు రాష్ట్ర ప్రభుత్వము తరపున పని చేయు ప్రాధికార సంస్థలో సంపూర్ణముగా నిహితము కావలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014లోని 21(1) పరిచ్ఛేదము ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్రంలో జిల్లా కలెక్టరుగా పని చేసిన అనుభవము ఉన్నట్టి కమీషనరును ప్రాధికార సంస్థ ప్రధాన కార్యనిర్వహణాధికారిగా నియమించవలెను. రాష్ట్ర ప్రభుత్వము, 27-07-2016 తేదీ గల జి.ఏ. (ఎస్.సి-ఎ) శాఖ జి.ఒ.ఆర్.టి.నెం. 1591 ద్వారా గుంటూరు జిల్లా జాయింటు కలెక్టరు మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌ను బదిలీచేసి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు రాజధాని ప్రాంతం (సి.ఆర్.డి.ఎ.) కమీషనరుగా నియమించినది. అందుచేత, ఏదేని న్యాయపరమైన చిక్కును నివారించడానికై జిల్లా కలెక్టరు పదవికి తగిన అర్హతలు మరియు యోగ్యతను కలిగి ఉన్నట్టి వ్యక్తిని 27-07-2016 తేదీ నుండి గతకాలిక ప్రభావము వర్తించే విధముగా రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థకు కమీషనరుగా నియమించుటకై ప్రభుత్వమునకు వీలు కల్పించుటకు గాను సదరు చట్టములోని 21(1) పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరము ఏర్పడినది.

అంతేకాకుండా, సదరు చట్టములోని 25వ పరిచ్ఛేదము ప్రకారము చట్టమును నిర్వహించు నిమిత్తము, రాజధాని ప్రాంతం లోపల తన ఉద్దేశములను నెరవేర్చుటకు మరియు ఖర్చును భరించుటకై ప్రాధికార సంస్థకు వీలు కల్పించుటకు గాను ఒక అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయడమయినది. రాజధాని నగర ప్రాంతములో స్వచ్ఛంద భూసమీకరణ పథకము ద్వారా సదరు చట్టము ప్రకారము అభివృద్ధి పథకములను చేపట్టవలెనని, మరియు భూసమీకణ పథకములోని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థలో నిహితమై ఉన్నట్టి వాటాను మౌలిక సదుపాయముల అభివృద్ధి కొరకు వినియోగించవలెననీ, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థను ఆదేశించినది. అభివృద్ధి నిధిలో విలీనం చేసినట్లైతే, భూసమీకరణ పథకము క్రింద మౌలిక సదుపాయముల అభివృద్ధి బాధ్యత నిమిత్తము ద్రవ్యంగా మార్చబడిన నిధిని పర్యవేక్షించి వినియోగించుట కష్టతరమవుతుంది. అందుచేత, సదరు నిబంధనను తగిన విధముగా సవరించుట ద్వారా ప్రాధికార సంస్థ సజావుగా పాలనా నిర్వహణ సాగించుట కొరకు అభివృద్ధి నిధి క్రింద ఒక ఉపనిధిని కలిగిఉండు అవసరము ఏర్పడినది. ప్రాధికార సంస్థకు బదులుగా, భూసమీకణ పథకమునకు చెందిన ఆస్తి వాటాను ప్రభుత్వమునకు సంక్రమింపచేసినట్లైతే, పన్ను చెల్లింపు బాధ్యత ఉండబోదు. 01-07-2016 నుండి గతకాలిక ప్రభావము వర్తింపుతో, సదరు చట్టములోని 57 మరియు 84 పరిచ్ఛేదములను తగిన విధముగా సవరించుటకు నిర్ణయించడమయినది.

తదనుసారంగా, 21(1) పరిచ్ఛేదములోని సదరు నిబంధనలను 27-07-2016 నుండి గతకాలిక ప్రభావము వర్తింపుతోనూ మరియు మిగిలిన నిబంధనలను 01-07-2016 నుండి సవరించుటకు ప్రభుత్వము నిర్ణయించడమయినది.

ఈ బిల్లు, పై నిర్ణయాలను అమలు పరచుటకు ఉద్దేశిస్తున్నది.

**పి. నారాయణ**

పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి, పట్టణ నీటి సరఫరా
మరియు పట్టణ ప్రణాళిక శాఖా మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమం క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పి. నారాయణ
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి, పట్టణ నీటి సరఫరా
మరియు పట్టణ ప్రణాళిక శాఖా మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati